RNI NO.APTELU2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
శనివారం । 27 । జూన్ । 2026

వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

తల్లాడ,జూన్ 26(తెలంగాణ వాణి):
గార్ల ఒడ్డులోని సాయి రాగూర్ ఫంక్షన్ హాల్‌లో నరసింహారావుపేట గ్రామానికి చెందిన శ్రీ సుంకర వెంకటప్పయ్య శ్రీమతి వెంకటమ్మ దంపతుల కుమారుడు చిరంజీవి సతీష్ , ఉషశ్రీ వివాహ రిసెప్షన్ వేడుక ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ నరసింహారావుపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహ రావు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు , వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐబీ సూరి, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత అందరిది : బోడపట్ల రవీందర్

తల్లాడలో సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులుప్రజా సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని సూచన

తల్లాడ, జూన్ 26 (తెలంగాణ వాణి):
స్థానిక మండలంలో సీపీఎం సత్తుపల్లి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు రెండో రోజు నిర్వహించారు. మాచర్ల భారతి పర్యవేక్షణలో వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ శిక్షణ తరగతులకు శీలం సత్యనారాయణ రెడ్డి ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. జిల్లా రాజకీయ అకాడమిక్ సెల్ బాధ్యులు బోడపట్ల రవీందర్ శిక్షణ తరగతులకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని వైవిధ్యం, రాజ్యాంగ విలువలు, లౌకిక స్ఫూర్తికి విఘాతం కలిగే విధంగా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను దేశ ప్రజలపై అమలు చేయడానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు.ప్రభుత్వ విధానాలు నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేలా ఉన్నాయని ఆరోపించారు. భారత రాజ్యాంగం కల్పించిన లౌకిక, ప్రజాస్వామ్య, సమానత్వ విలువలను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.మతం, కులం పేరుతో ప్రజలను విభజించే రాజకీయాలకు బదులుగా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే విధానాలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజల హక్కుల కోసం సీపీఎం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు.అలాగే కేంద్ర సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారని ఆరోపిస్తూ, రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాచర్ల భారతి, జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, చలమాల విఠల్‌రావు, జాజిరి శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు, తన్నేరు కృష్ణార్జునరావు, అయినాల రామలింగేశ్వరరావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, మాదాల వెంకటేశ్వరరావు, జాజిరి జ్యోతి, అరవపల్లి జగన్మోహన్‌రావు, రావుల రాజబాబు, శీలం కరుణ, నాగమణి, కృష్ణవేణి, రజిని, మోహన్‌రావు, తమ్మిశెట్టి శ్రీను, ప్రతాప్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ మెట్రిక్ హాస్టల్ వర్కర్స్ పై డిడి శ్రీలత కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

ఐఎఫ్టియు నేత నాగేశ్వరరావు

కొత్తగూడెం సింగరేణి, జూన్ 26 (తెలంగాణ వాణి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో పనిచేస్తున్న వర్కర్స్ పై జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీలత కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని తక్షణమే ఆమె ఆలోచన మార్చుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో పనిచేస్తున్న వర్కర్స్ కి 16 నెలలుగా వేతనాలు ఇవ్వకపోగా గ్రీవెన్స్ లో కలెక్టర్ తెలియజేసినందుకు వర్కర్స్ పట్ల కక్ష సాధింపు చర్యలు పాల్పడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా కొంతమంది ఉద్యోగాలు ఆపడం,మగవారిని ఆడవారి హాస్టల్ కి,ఆడవారిని మగవాళ్ళ హాస్టల్ కి ఎలాంటి రిలీవింగ్ ఆర్డర్ లేకుండా ట్రాన్స్ఫర్ చేయడం అనైతిక చర్య అని వ్యాఖ్యానించారు. వాచ్మెన్ స్వీపర్ గా స్వీపర్లను వంట కుక్ లుగా వంట కుక్ లని హెల్పర్స్ గా చేస్తూ వారిని బెదిరింపులకు గురిచేస్తూ పనిలోకి పోవాలని లేకుంటే డ్యూటీ నుంచి తీసేస్తామని హెచ్చరికలు జారీ చేయడం సరైంది కాదన్నారు. అయితే ఎలాంటి ఆర్డర్స్ లేకుండా కొంతమంది డ్యూటీని నిలిపివేసిందని,ఇది మంచి పద్ధతి కాదని తక్షణమే సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీలత పై జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలకు రు.5 నుండి రు.10వేల మధ్య వేతనాలతో వారి కుటుంబ జీవనం నడిపించుకుంటున్నారని పేర్కొన్నారు. కాగా ఇప్పుడు అకస్మాత్తుగా నిబంధనలకు విరుద్ధంగా వేరే ఏరియాల్లోని హాస్టల్స్ కు పంపుతున్నారని, దీనివల్ల రూమ్ రెంట్లు కట్టలేక పిల్లల చదివించలేక అనారోగ్యాల పాలైనప్పటికీ ఆరోగ్యం చూపించుకోలేక చాలా ఇబ్బందులతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా వారి పెండింగ్ వేతనాలు మొత్తం చెల్లించాలని ఆయన కోరారు. 16 నెలలుగా హాస్టల్స్నో వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక వారి శ్రమకు తగ్గ ఫలితం కూడా ఇవ్వడం లేదన్నారు.ఈ వర్కర్స్ పై జిల్లా కలెక్టర్ మానవతా దృక్పథంతో ఆలోచించి నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న శ్రీలత పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు నాయకులు గండూరి సంజీవరావు ఉప్పరబోయిన రామ్మూర్తి రాజకుమార్ పార్వతి ప్రణయ్ కుమార్ రామ్ చరణ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వైరాలో నూతన మహిళా క్లబ్‌గా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆవని

మహిళల సేవ మార్గంలో నడవాలి.
మహిళలే మహారాణులు.
ఎల్ సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు

వైరా, జూన్ 26 (తెలంగాణ వాణి) :
వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరాలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆవని నూతన క్లబ్ ను ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిఎంటి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సూచనల మేరకు వారి ప్రతిపాదనలతో మహిళ క్లబ్ ను నిరాడంబరంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు కూడా సేవా రంగంలో ముందుండాలని రాజకీయ రంగంలో కూడా రాణిస్తూ కూడా సేవా మార్గంలో కూడా మరింతగా సేవలందించాలని మహిళలే మహారాణులుగా సేవలు అందించాలని ఉద్దేశంతో మహిళా ను ఏర్పాటు

చేయటం జరిగిందని ఎల్సీఎఫ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు పేర్కొన్నారు ఈ సందర్భంగా జిఎంటి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం లయన్స్ క్లబ్ కొణిజర్ల క్లబ్బును ఏర్పాటు చేశామని ఈరోజు మహిళ క్లబ్ ను కూడా జిల్లా 320ఈ గవర్నర్ మదన్మోహన్ రేపాల ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సూచనలు మేరకు వైరాలో ఈరోజు మహిళా క్లబ్ ను ఏర్పాటు చేశామని మహిళలను కూడా అన్ని రంగాలతో పాటు లయన్స్ క్లబ్ సేవలను కూడా వారి సేవలను సమాజంలో ఉపయోగించుకోవాలని ఉద్దేశంతో ఈ మహిళల క్లబ్ ను ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన స్పష్టం చేశారు అనం తరం మహిళ నూతన క్లబ్ లయన్స్ క్లబ్ ఆఫ్ వైరాఆవని గా నామకరణం చేసిఈ రోజు ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన క్లబ్ మహిళ అధ్యక్షులుగా గద్దె నీరజ ఉపాధ్యక్షులుగా పువ్వాళ జయశ్రీ సెక్రటరీగా సుగ్గల మాధవి జాయింట్ సెక్రటరీగా పైడిపల్లి శ్రావణి కోశాధికారిగా కొదుమూరి భాగ్యలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. పదిమందిని సభ్యులుగా చేర్చుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చింతో జు నాగేశ్వరరావు రీజియన్ సెక్రటరీ జిల్లా డైరీ అసోసియేట్ ఎడిటర్ పెనుగొండ ఉపేందర్ రావుజిల్లా ఉమెన్స్ కేర్ కోఆర్డినేటర్ మాదినేని సునీత నూతన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.